POLITICAL NEWS 9 (PN9TV)
NVR tv
ప్రతి మాట జనం కోసం
NAMA BORADCASTING PVT. LTD.
APTEL/ RNI /2025/65981
# పొలిటికల్ పవర్
సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com
Voice of A.P. & Telangana BHARAT TELUGU TV
సంపుటి : 4 | సంచిక : 221 | శనివారం, 14-06-2025 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 వెల : 2-00

# ఈ వినాశనం బాధాకరం

**- బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం: నరేంద్ర మోదీ**
**- అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిన ప్రాంతాన్ని పరిశీలించిన ప్రధాని**

**అహ్మదాబాద్, జూన్ 13, పొలిటికల్ పవర్ న్యూస్:** విమాన ప్రమాద స్థలంలో జరిగిన వినాశనం బాధాకరమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ విషాద ఘటనలో తమవారిని కోల్పోయిన బాధితులకు అండగా నిలుస్తామని చెప్పారు. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిపోయిన ప్రాంతాన్ని ప్రధాని శుక్రవారం పరిశీలించారు. పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, ఆ రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘవిలతో కలిసి ఘటనా స్థలానికి వెళ్లారు. సుమారు 20 నిమిషాలు అక్కడే ఉండి.. ప్రమాద స్థలంలో పరిస్థితి, సహాయక చర్యల వివరాలను తెలుసుకున్నారు. బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంలోకి విమానం దూసుకెళ్లిన తీరును అధికారులు వారికి తెలిపారు. అనంతరం మోదీ నగరంలోని ప్రభు త్వ ఆస్పత్రికి వెళ్లారు. విమాన ప్రయాణికుల్లో ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి విశ్వాస్ కుమార్ రమేశ్‌ను, విమానం కూలిన భవనంలో గాయపడి చికిత్స పొందుతున్న 25మంది మెడికోలు, ఇతరులను పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్స వివరాలపై ఆరా తీశారు. తర్వాత అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని గుజరాత్ సెయిల్ కార్యాలయంలో ఆ రాష్ట్ర అధికారులు, పౌర విమానయాన అధికారులతో ప్రమాద ఘటనపై సమీక్షించారు. సహాయక చర్యల తీరు, మృతదేహాల గుర్తింపు వంటి అంశాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలకు తగు సహాయసహకారాలు అందించాలని ఆదేశించారు. తర్వాత ప్రధాని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "అహ్మదాబాద్‌లో విమానం కూలిన ప్రాంతాన్ని పరిశీలించాను. అక్కడ జరిగిన వినాశనం బాధాకరం. సహాయక చర్యలుచేపట్టిన అధికారులు, బృందాలతో సమావేశమై పరిస్థితిని తెలుసుకున్నాను. ఈ విషాదకర ఘటనలో తమవారిని కోల్పోయిన బాధితులకు తోడుగా నిలుస్తాం"అని పేర్కొన్నారు.



**విజయ్‌భాయ్ ఇకలేరని నమ్మలేకపోతున్నా..**

విమాన ప్రమాదంలో కన్నుమూసిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ కుటుంబసభ్యులను ప్రధాని మోదీ పరామర్శించారు. అహ్మదాబాద్‌లోని విజయ్ రూపాణీ నివాసానికి వెళ్లి.. ఆయన భార్య అంజలి, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. "విజయ్ భాయ్‌తో ఎన్నో ఏళ్లుగా కలిసి పనిచేశాను. గుజరాత్ అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన ఇక లేరన్న విషయాన్ని నేను నమ్మలేకపోతున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. విమానం కుప్పకూలిన ఘటనలో మరణించిన వారి కుటుంబసభ్యులు, బంధువుల కోసం ఎయిరిండియా శుక్రవారం 4 సహాయక కేంద్రాలను ఏర్పా టు చేసింది. అహ్మదాబాద్, ముంబై, ఢిల్లీ, లండన్‌లోని గట్విక్ ఎయిర్‌పోర్టులలో ఈ సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని... మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అహ్మదాబాద్‌కు చేరుకునేందుకు అవసరమైన సహకారం అందిస్తాయని ప్రకటించింది.

# లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు: టీటీడీ





**తిరుమల, జూన్ 13, పొలిటికల్ పవర్ న్యూస్:** శ్రీవారి లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది. లడ్డూ ప్రసాదంపై తెలంగాణకు చెందిన భక్తుడు చేసిన ఆరోపణలు అసత్యమని శుక్రవారం ఓ ప్రకటనలో స్పష్టంచేసింది. 'జూన్ 8న శ్రీవారి లడ్డూప్రసాదం తినేటప్పుడు నోట్లో గాయమైందని రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్‌కుమార్ ఆరోపించారు. వైద్య పరీక్షల్లో నాలుక కొరుక్కోవడంతో గాయమైనట్టు తేలింది. టీటీడీ నుంచి నష్టపరిహారం పొందాలనే దురుద్దేశంతో లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియాలో అతను చేసిన అసత్య ఆరోపణల్ని ఖండిస్తున్నాం' అని టీటీడీ పేర్కొంది.

# 25లోపు రైతుభరోసా

**- సాగుచేసే రైతులందరికీ పెట్టుబడి సాయం: తుమ్మల**



**ఖమ్మం, జూన్ 13, పొలిటికల్ పవర్ న్యూస్:** వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున ఈనెల 25లోపు రాష్ట్రంలోని సాగుచేసే రైతులందరికీ రైతుభరోసా అందిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ.6 వేల చొప్పున రూ.10 వేల కోట్లను రైతులకు అందించబోతున్నామన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బాలప్పేటలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈసారి రైతుభరోసా నిబంధనల ప్రకారం 54 ఎకరాల మెట్ట ఉన్న రైతులకు కూడా అందిస్తామని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిధిలో 18 ఎకరాలు, చెరువుల కింద 27 ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తామని పేర్కొన్నారు.

# ఎలా బతికానో నాకే అర్థం కావట్లేదు!

**- విమానం కూలగానే నేనూ చనిపోయాననుకున్నా**
**- విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ రమేశ్ వ్యాఖ్యలు**
**- రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోదీ**

**అహ్మదాబాద్, జూన్ 13, పొలిటికల్ పవర్ న్యూస్:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైన ప్రయాణికుడు విశ్వాసకుమార్ రమేశ్ (45)! తాను బతకడం నిజంగా అద్భుతమేనని రమేశ్ చెప్పారు. ప్రస్తుతం అహ్మదాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం డీడీ న్యూస్‌తో ప్రమాద ఘటన గురించి వివరించారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు ఊడి పడిందని, అందువల్లే తాను బతికి బయటపడ్డానని చెప్పారు. విమానంలో ఎడమవైపు ఉన్న తన 11ఏ సీటు అత్యవసర ద్వారానికి సమీపంలో ఉందన్నారు. "అంతా నాకళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కావడం లేదు. విమానం కింద పడగానే నేనూ చనిపోయాననుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి శిథిలాల్లో ఉన్నా. విమానం కూలిన తర్వాత నేను కూర్చున్న భాగం భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో పడిపోయింది. విమానం డోర్ విరిగిపోయి ఉంది. నా సీటు విరిగిపోయి, ఎగిరి పడ్డా. వెంటనే లేచి, శిథిలాల నుంచి నడుచుకుంటూ బయటకు వచ్చా. విమానం కుడివైపు భాగంలో ఉన్నవారికి పక్కనే గోడ ఉండడంతో బయటపడే మార్గం లేకపోయింది. ఎడమ వైపు మాత్రం కొంత ఖాళీ ప్రదేశం ఉండడంతో నేను బయటపడగలిగా.



నేను బతికానంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. నా కళ్ల ముందే ప్రయాణికులు ప్రాణాలొదిలారు. శిథిలాల నుంచి బయటకు వచ్చేటప్పుడు మంటల ధాటికి నా ఎడమ చేతికి గాయమైంది" అని రమేశ్ తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలయ్యాయి. అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రమేశ్‌ను శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆయనకు ప్రాణాపాయంలేదని వైద్యులు తెలిపారు. కాగా బ్రిటన్‌లో నివాసముంటున్న రమేశ్ గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. ఆయన ప్రాణాలతో బయటపడడాన్ని ఊహకందని అద్భుతంగానే భావిస్తున్నారు. ఎయిరిండియా విమానంలోని 11ఏ సీటులో రమేశ్ కూర్చున్నారు. ఈ సీటు అత్యవసర ద్వారాల్లో ఒకదానికి దగ్గర్లో ఉండడం కూడా రమేశ్ ఈ ప్రమాదం నుంచి బయటపడడానికి కారణమై ఉంటుందని భావిస్తున్నారు. సీట్ మ్యాప్ ప్రకారం.. బోయింగ్ 787-8 విమానాల్లో ఎకానమీ క్లాస్‌లో మొదటి వరుసలో ఉన్న ఆరు సీట్లలో 11ఏ ఒకటి. అత్యవసరంగా బయటకి వెళ్లే మార్గాల్లో ఒకదానికి దగ్గర్లో ఉన్న కిటికీ సీటు ఇది. కాగా, ప్రస్తుతం ఎయిరిండియా వద్ద 27బోయింగ్787-8 డ్రీమ్‌లైనర్ విమానాలున్నాయి. రానున్న రోజుల్లో ఈ విమానాలన్నింటినీ భద్రతా పరీక్షలకు పంపే అవకాశాలు ఉన్నాయి.

## వైయస్సార్ కడప జిల్లా ఏ.డీ./డీఐ పిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన పద్మజ !



**పొలిటికల్ పవర్. & పిఎన్9 టీవీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో పసుపులేటి ఉమాశంకర్:** వైయస్సార్ కడప జిల్లా, జూన్ 13 : సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సహాయ సంచాలకులు (ఏ.డి.)గా పద్మజ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ పద్మజ మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా లో సహాయ సంచాలకులు (ఏ.డి.)గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై కడప జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో ఏ.డీ.గా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్బంగా ఆమె కోరారు. ఈ సందర్భంగా ఏ.ఈ.ఐ.ఈ శ్రీనివాస రావు, డివిజనల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్,ఏవీఎస్ నాగయ్య, రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, ఇతర సిబ్బంది ఏడికి అభినందనలు తెలియజేశారు.






# ప్రజలు అందరూ అధైర్యపడవద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం



- గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం ప్రజలను మోసం చేసింద్రు,
- కొత్తకోట మండలంలో 23 గ్రామాలకు గాను రెండు గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఒక్కొక్కరి దగ్గర రెండు లక్షల రూపాయలు చొప్పున వసూలు చేసింద్రు,
- బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం,
- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
నిరుపేదలైన ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని అధైర్యపడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం మని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసింద్రని, నియోజకవర్గంలో అతిపెద్ద మండలమైన కొత్తకోట మండలంలో 23 గ్రామాలకు గాను రెండు గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఒక్కొక్కరి దగ్గర రెండు లక్షల రూపాయలు చొప్పున వసూలు చేసింద్రు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బి పి ఆర్ గార్డెన్ లో కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు అధ్యక్షతన కార్యక్రమంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండలంకు చెందిన వివిధ గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని అన్నారు, గత ప్రభుత్వం చేసిన అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నామన్నారు. విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని గ్రామాలకు పట్టణానికి మంజూరైన 660 ఇళ్లకు గాను 33 కోట్ల రూపాయలు ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల చొప్పున మంజూరు చేశామని అన్నారు. పాలమూరు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ నికి ఈ సంవత్సరం 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఓరగబెట్టింది ఏమీ లేదని, కాళేశ్వరం పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకుందన్నారని, లక్ష కోట్లు పెట్టి కట్టిన కాలేశ్వరం సంవత్సరంలోని కూలిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్ల కింద నిర్మించిన శ్రీశైలం, నాగార్జునసాగర్, జూరాల, సరళ సాగర్, కోయిల్ సాగర్ ఇప్పటికి చెక్కుచెదరలేదని అన్నారు. మొన్నటి వరకు ఇంజనీర్లను, అధికారులను పక్కనపెట్టి, తన సొంత ఆలోచనతో కాళేశ్వరం నిర్మించానన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కమిషన్ విచారణ ముందు తన తప్పును, అధికారుల మీద నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ వాడుతున్న భాషపై ఎమ్మెల్యే జియంఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ తప్పు చేయడంతోనే కాళేశ్వరం కమిషన్ ఆయన్ను విచారించిందని అన్నారు. విచారణకు పిలిచి కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరని కేటీఆర్ బలుపు, అహంకారంతో మాట్లాడుతున్నరని, తెలంగాణ ప్రజలు చిత్తుగా ఓడించి ఫామ్ హౌజ్ కు పంపిన కేటీఆర్ కు సిగ్గు రావడం లేదని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ తన భాషను మార్చుకోకపోతే తాట తీస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి మంజూరైన 30 పడకల ఆసుపత్రికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. తదనంతర%శీ% కొత్తకోట మండల పరిధిలోని మీ రాశి పల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. భూ సమస్య ఏదైనా ఉంటే గ్రామంలోకి వచ్చిన అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని, రెవెన్యూ సదస్సులో మీరు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యను అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. అనంతరం గ్రామంలో వడ్డెర, యాదవ సంఘాల కమ్యూనిటీ హాల్స్ పెండింగ్ పనులకు, కుర్వ సంఘం కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు తెలుగు బాలమ్మ ఇంటి నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, తదనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు సలీం ఖాన్, పట్టణ అధ్యక్షులు శీనన్న, జిల్లా ప్రధాన కార్యదర్శులు పి కృష్ణారెడ్డి, ఎన్ జె. ఓహెజ్, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పి జె బాబు, సీనియర్ నాయకులు రావుల కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు జేయం. మిషేక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, జెసిబి రాములు, రామ్మోహన్ రెడ్డి, ముజీబ్, కొత్తకోట మైనార్టీ అధ్యక్షులు ఎజాస్ అలీ, మాజీ వార్డు సభ్యులు నరేంద్ర సాగర్, దేవరకద్ర అసెంబ్లీ అధ్యక్షులు ముస్తఫా, 1వార్డు ఇంచార్జ్ పి. రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సంజీవులు, మోహన్ రెడ్డి, సాయిల్ యాదవ్, మహమ్మద్ ఖలీల్, ఎండి. ఫెరోస్, రాములు యాదవ్, ముంత లక్ష్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జలపాతాలకు పర్యాటక కేంద్రాలకు నిధులు కేటాయించాలి, అభివృద్ధి చేయాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారికి వినతి
- డివైఎఫ్ఐ నాయకుల వినతి



**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,14:**
కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జలపాతాలు మరియు పర్యాటక కేంద్రాలను అభివృద్ధి కొరకు నిధులుమంజూరు చేసి అభివృద్ధి చేయాలి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికనంద్ గొడిసెల కార్తీక్ అన్నారు, జిల్లావ్యాప్తంగా చాలా జలపాతాలు పర్యాటక కేంద్రాలు ఉన్నాయి వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసి దాని ద్వారా పారాటకులు ఎక్కువమంది వచ్చే అవకాశం ఉంది మరియు జిల్లాకు ఎక్కువగా రాబడి పెరుగుతుంది అన్నారు కొంత అభివృద్ధి అవ్వటానికి అవకాశం ఉంటుంది అని అన్నారు, చింతల మాదాల జలపాతం ఉల్లిపిట్ట సంతుల గుండం మరియు గుండాల జలపాతం వాంకిడి మండలంలోని జలపాతాలు వాటితో పాటు పర్యటక కేంద్రాలు ఆడ ప్రాజెక్ట్ మర్లవాయి జోడేఘాట్ ప్రాణహిత ప్రాజెక్ట్ వంటివి జిల్లాలో ఉన్నాయని వాటిని అభివృద్ధి చెయ్యక చాలామంది పరాటకులు రావడానికి ఇబ్బంది పడుతున్నారు వర్షాకాలం కావున జలపాతాలను దృష్టిలో పెట్టుకొని త్వరలో మహిళల కొరకు ప్రత్యేక గదులు మరియు మూత్రశాలలు ఏర్పాటు చేసి పర్యటకులకు అన్ని విధాలుగ సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని మరియు జలపాతాల చుట్టూ ప్రత్యేక కంచెలు ఏర్పాటు చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తాము వాటితో పాటు ప్రత్యేక నైట్ వాచ్మెన్ ఉండేటట్లు చూస్తాము అన్నారు మరియు జిల్లా ఫారెస్ట్ అధికారులుతో మాట్లాడి అభివృద్ధి చేసేలా చూస్తామని మరియు జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడి ప్రత్యేక పర్యవేక్షణ ఉండేటట్లు చూస్తామని రాత్రిపూట వాచ్మెన్ ఉండేటట్లు చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికనంద్ గోడిసెల కార్తీక్ జిల్లా ఉపాధ్యక్షురాలు చాపిడి శ్రావణి తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,14:**





ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆదర్శ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర బడి బాట కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే తో కలసి పాల్గొన్నారు, తల్లితండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలిపారు. గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలలలో, వసతి గృహాలలో చదివే విద్యార్థులకు డైట్ చార్జీలను భారీగా పెంచడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలలో, గురుకులాలలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు గల భవనాలు ఉన్నాయని, అన్ని అర్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపరూ.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంచార్జి శ్యాం నాయక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, ఎం. సి. ఎ. ఓ. ఉద్ధవ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, జి.సి. డి.ఓ. శకుంతల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- పుస్తకాలు మరియు యూనిఫామ్స్ ఇతర ఇతర వస్తువులను అమ్ముతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. రాజేష్




**(పొలిటికల్ పవర్) సంగారెడ్డి, జూన్ 13:**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి రాజేష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తున్నాయని ఎల్కేజీ యూకేజీ చదివే విద్యార్థులకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని అదే కాకుండా పుస్తకాల పేరిట యూనిఫామ్స్ పేరిట వేల రూపాయల్లో పేరెంట్స్ నుండి దండుకుంటున్నారని తక్షణమే విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి ఈ యొక్క పాఠశాలల గుర్తింపులను రద్దు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న సమయంలో ప్రైవేటు విద్యాసంస్థలు యదేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని తక్షణమే ఏదైతే కార్పోరేటు ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయో వాటిపైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు హరీష్, నాయకులు అభి, చిన్న, సోఫియా , గౌస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు, బాలికలకు జిల్లా భరోసా టీం ద్వారా చట్టాలపై అవగాహన సదస్సు




**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,14:**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్.ఆదేశాల మేరకు,ఎఎస్పీ చిత్తరంజన్ ఐ.పి.ఎస్ పర్యవేక్షణ లో శుక్రవారం రోజున రెబ్బేన మండలంలోని నక్కల గూడా గ్రామంలోని మహిళలకు బాలికలకు భరోసా ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భరోసా టీం ఇంచార్జ్ మహిళ ఎస్.ఐ తిరుమల మాట్లాడుతూ....

బాల బాలికలకు భరోసా సెంటర్లు ఏ విధంగా సహాయ పడతాయో వివరించారు.అత్యాచార బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని,భరోసా సెంటర్లో బాధితులకు లభించే సేవల గురించి వివరించారు. లీగల్ అడ్వైజర్ మాట్లాడుతూ...

బాలికలకు సేఫ్ టచ్ మరియు అన్ సేఫ్ టచ్ టచ్,ఫోక్సో చట్టం గురించి మరియు పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి , ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని , విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు. బాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఎలా ముందుకు వెళ్లాలో వివరించడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను గురించి అవగాహన కల్పించడం జరిగింది. మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు , నష్టాలు గురించి తెలియజేశారు. భరోసా కౌన్సిలర్ మాట్లాడుతూ.... ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్,వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీం,భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని,అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. భరోసా నెంబర్ 8712670561 తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భరోసా టీం లీగల్ సపోర్ట్ పర్సన్ శైలజ, కౌన్సిలర్ జీవిత, ఏ.ఎన్.ఎం విజయ లక్ష్మీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## ఒక మార్పు - అభివృద్ధికి మలుపు



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**

100 రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ పట్టణంలోని 2,7,8,17 %ు% 26 వ వార్డులో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై స్ప్రే చేయడాన్ని మరియు వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరం అని తెలిపినారు మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో తనిఖీలు నిర్వహించిన సందర్భముగా అనేక ఇళ్ల వద్ద పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు ,నీటి కుండీలు వాటిలో నీరు నిలిచిపోయి ఉంటే దోమల లార్వాల వృద్ధికి అనుకూలమైన వాతావరణం నెలకొనే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. కూలర్లు కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి కుండీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తీసివేయాలి మీ ఇంటిలో ఉండే టైర్లలో కూలర్లలో నీటి తొట్టెలలో డ్రమ్ములలో పూల కుండీలలో నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలి.మీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్,పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ బడుల్లో దోపిడీ .. యథేచ్ఛగా సామగ్రి విక్రయం

- నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో సామగ్రి విక్రయాలు,
- విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేస్తున్నాయి,
- విద్యార్థులకు అవసరం లేకున్నా బలవంతంగా అంటగడుతున్నారు,
- విద్యా శాఖాధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి,



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**

జూన్? నెల వచ్చిందంటే ప్రైవేట్? బడులు అడ్మిషన్లు, డొనేషన్ల పేరిట వసూళ్లకు పాల్పడు తున్నారు.

ఒకవైపు నిబంధనలకు విరుద్ధంగా డొనేషన్లు తీసుకుంటూ, మరోవైపు పాఠశాలల్లో రకరకాల సామగ్రి ఎక్కువ ధరకు విక్రయిస్తూ తల్లిదండ్రులను దోచుకుంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలల రీ ఓపెనింగ్ ? అనగానే ప్రైవేట్? పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని తెలిపారు. జిల్లాలో ప్రైమరీ, హైస్కూల్ కలిపి దాదాపు 600 వరకు ప్రైవేటు పాఠశాలలు ఉంటాయని, గురువారం నుంచి పాఠశాలలు ప్రారంభం కానుండగా ఇప్పటికే అడ్మిషన్ల పేరిట ప్రైవేట్? పాఠశాలలు తల్లిదండ్రుల నుంచి పిండేస్తున్నాయి. ఎలాంటి వసతులు లేకున్నా, గారడి మాటలు చెప్పి పిల్లల నుంచి అడ్మిషన్లు చేసుకున్నారని, అనుమతి లేని బడుల విషయంలో విద్యాశాఖ ఉదాసీనంగా వ్యవహరిస్తోందని బయట ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పిజులకు తోడు బుక్స్ ?, యూనిఫామ్స్?, ఇతర సామగ్రి తమవద్దే కొనుగోలు చేయాలంటూ పలు పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్?కు మెసేజ్?లు పంపుతున్నారు. బడుల ప్రారంభానికి ముందే స్టాల్లను తెరిచి విక్రయిస్తున్నాయి. కొన్ని పాఠశాలలు నేరుగా విక్రయిస్తే, మరికొన్ని పాఠశాలలో బయట దుకాణాలతో అనుసంధానం చేసుకొని వసూళ్ల దందాకు పాల్పడుతున్నారు. బయటి మార్కెట్?లో తక్కువ ధరకు దొరికే ఆయా సామగ్రిని రెండింతలు ఎక్కువ ధరకు విక్రయిస్తూ తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నారు. ప్రవేట్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాలలో డొనేషన్లు తీసుకోవడం, సామగ్రిని విక్రయించడం చేయొద్దు. కానీ ప్రస్తుతం ప్రతి పాఠశాలలో నోట్ బుక్?లు, బూట్లు, బెల్ట్, స్పోర్ట్స్ డ్రెస్సులు, స్కూల్ డ్రెస్సులు, ప్రీప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులకు పుస్తకాలు విక్రయిస్తున్నాయి. తరగతిని బట్టి ధరను నిర్ణయిస్తూ అన్ని కలిపి ఒకే ప్యాకేజీలో అందజేస్తున్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థి సంఘాలు వీటిపై నిరసనలు వ్యక్తం చేస్తున్నా ఫలితం లేకుండా పోయింది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తనిఖీలు చేసి నోటీసులు అందజేస్తున్న అధికారులు ఆ తర్వాత చేతులు దులుపుకోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్ లపై పరివేక్షణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రజలు కోరుచున్నారు.

**1, కార్పొరేట్ పేరిట అదిక డబ్బులు వసూలు వస్తున్న ప్రైవేట్ స్కూళ్లను తరిమివేయాలి.**

**అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ వనపర్తి మున్సిపాలిటీ.**

కార్పొరేట్ పేరిట అదిక డబ్బులు వసూలు చేయాలని వస్తున్న ప్రైవేట్ స్కూళ్లను తరిమివేయాలని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో మొదటి ప్రాధాన్యతగా జాయిన్ చేయాలని, వనపర్తి లోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పేరుతో వస్తున్న మోసపూరిత పాఠశాలలను, కళాశాలలను పారద్రోలాలి.గురువారం నుంచి పాఠశాలలు ప్రారంభం కానుండగా ఇప్పటికే అడ్మిషన్ల పేరిట ప్రైవేట్? పాఠశాలలు తల్లిదండ్రుల నుంచి పిండేస్తున్నాయి. ఎలాంటి వసతులు లేకున్నా, గారడి మాటలు చెప్పి పిల్లల నుంచి అడ్మిషన్లు చేసుకున్నారని, అనుమతి లేని బడుల విషయంలో విద్యాశాఖ ఉదాసీనంగా వ్యవహరిస్తోందని బయట ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పిజులకు తోడు బుక్స్ ?, యూనిఫామ్స్?, ఇతర సామగ్రి తమవద్దే కొనుగోలు చేయాలంటూ పలు పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్?కు మెసేజ్?లు పంపుతున్నారు.

బడుల ప్రారంభానికి ముందే స్టాల్లను తెరిచి విక్రయిస్తున్నాయి. కొన్ని పాఠశాలలు నేరుగా విక్రయిస్తే, మరికొన్ని పాఠశాలలో బయట దుకాణాలతో అనుసంధానం చేసుకొని వసూళ్ల దందాకు పాల్పడుతున్నారు. బయటి మార్కెట్?లో తక్కువ ధరకు దొరికే ఆయా సామగ్రిని రెండింతలు ఎక్కువ ధరకు విక్రయిస్తూ తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నారు.
ప్రవేట్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా
విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాలలో డొనేషన్లు తీసుకోవడం, సామగ్రిని విక్రయించడం చేయొద్దు.

**2, పాఠశాలల రీ ఓపెనింగ్ ? అనగానే ప్రైవేట్? పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి,**

**ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జేయం. మిస్సేక్ కొత్తకోట పట్టణం వనపర్తి జిల్లా.**

పాఠశాలలు ప్రారంభం కానుండగా ఇప్పటికే అడ్మిషన్ల పేరిట ప్రైవేట్? పాఠశాలలు తల్లిదండ్రుల నుంచి పిండేస్తున్నాయి. ఎలాంటి వసతులు లేకున్నా, గారడి మాటలు చెప్పి పిల్లల నుంచి అడ్మిషన్లు చేసుకున్నారని, అనుమతి లేని బడుల విషయంలో విద్యాశాఖ ఉదాసీనంగా వ్యవహరిస్తోందని బయట ప్రజల్లో
గుసగుసలు వినిపిస్తున్నాయి. పిజులకు తోడు బుక్స్ ?, యూనిఫామ్స్?, ఇతర సామగ్రి తమవద్దే కొనుగోలు చేయాలంటూ పలు పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్?కు మెసేజ్?లు పంపుతున్నారు. బడుల ప్రారంభానికి ముందే స్టాల్లను తెరిచి విక్రయిస్తున్నాయి. కొన్ని పాఠశాలలు నేరుగా విక్రయిస్తే, మరికొన్ని పాఠశాలలో బయట దుకాణాలతో అనుసంధానం చేసుకొని వసూళ్ల దందాకు పాల్పడుతున్నారు. బయటి మార్కెట్?లో తక్కువ ధరకు దొరికే ఆయా సామగ్రిని రెండింతలు ఎక్కువ ధరకు విక్రయిస్తూ తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నారు.
ప్రతి పాఠశాలలో నోట్ బుక్?లు, బూట్లు, బెల్ట్, స్పోర్ట్స్ డ్రెస్సులు, స్కూల్ డ్రెస్సులు, ప్రీప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులకు పుస్తకాలు విక్రయిస్తున్నాయి. తరగతిని బట్టి ధరను నిర్ణయిస్తూ అన్ని కలిపి ఒకే ప్యాకేజీలో అందజేస్తున్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థి సంఘాలు వీటిపై నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి.







## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం...

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**



కోరుట్ల పట్టణ 13వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ విచ్చేసి విద్యార్థులతో అక్షరాలు దిద్దించారు అనంతరం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పోషణతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు మూడు నుంచి ఆరేళ్ల పిల్లల నమోదు ఫ్రీ స్కూల్ హాజరు పెంచడం ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడీ కేంద్రం బడులలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి సిలబస్ రూపొందించారని ఆటపాటలతో పిల్లలకు విద్యా సృజనాత్మక వెలికి తీయడం జరుగుతుందన్నారు అంగన్వాడిలోని పిల్లలకు ప్రభుత్వం యూనిఫాంలో ఆటవస్తులు ఫర్నిచర్ మ్యాట్లు ప్రియదర్శిని పుస్తకాలు అందిస్తుందన్నారు అంగన్వాడి బడి ద్వారా మెరుగైన సేవలు అందజేస్తుందని తల్లిదండ్రులు దగ్గర నుండి అంగన్వాడిలో పిల్లలు చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్ తో పాటు అంగన్వాడీ కేంద్ర నిర్వాహకులు చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి వివేక్ జువ్వాడి నర్సింగరావు

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**



రాష్ట్ర మంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు శుక్రవారం హైదరాబాదులోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని పిసిసి కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు

## పారిశుద్ధ కార్మికులకు ఎస్ హెచ్ జి మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**





కోరుట్ల పట్టణంలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పారిశుద్ధ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు మరియు SHG మహిళలకు కోరుట్ల మున్సిపాలిటీలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. హెల్త్ క్యాంపు నిర్వహించిన గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ కి డి ఎం & హెచ్ఎం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్. అంతేకాకుండా పారిశుద్ధ విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ఈ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరడం జరిగింది. పట్టణ పారిశుద్ధ్యంలో పారిశుద్ధ కార్మికులు చేసే సేవలు మరువలేనివి. వీరు పారిశుధ్య విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. కావున ప్రతి ఒక్కరూ వారి సేవలను గుర్తించి వారిని గౌరవించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,అశోక్,మున్సిపల్ సిబ్బంది, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్

- ప్రజల అవసరాలను సకాలంలో సమకూరుస్తున్న ప్రజాప్రభుత్వం కాంగ్రెస్
- శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా, క్రీడా రంగాలను బలోపేతం చేసేందుకు, గ్రామాలలో మౌళిక వసతుల కలపన పై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా విద్యా కమిషన్ ను ఏర్పాటు చేసి,ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తూ పాఠశాలల పునః ప్రారంభం రోజు కన్నా ముందే పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, నోటబుక్కులు, ఏకరూప దుస్తులు చేరిపోవడం, పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు అందజేయడం ఇందుకు నిదర్శనం అన్నారు. శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాలలో పర్యటిస్తున్నారు. శ్రీరంగాపురం మండలంలోని శేరుపల్లి గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్యేయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనంను ప్రారంభించి, అయ్యవారిపల్లి గ్రామంలో నిర్వహించిన బడిబాట, అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న ఏకరూప దుస్తువులను నోట్ బుక్కులను, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అయ్యవారిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణపనులకు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెబ్బేరు, శ్రీరంగపురం మండలాలలోని ఈర్లదిన్నె, బునియాదిపూర్, సూగూరు, గ్రామాల్లో పర్యటించి నూతన పంచాయతీ భవనాలకు అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి, పెబ్బేరు మండల యూత్ అధ్యక్షులు రాజేష్, వనపర్తి మాజీ, కౌన్సిలర్ బ్రహ్మం చారి, మధుసూదన్ గౌడ్, నాయకులు రంజిత్ కుమార్, వెంకట్ రాములు, శ్రీహరి రాజు, యుగేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కురుమూర్తి, గంధం రాజశేఖర్, వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**



ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ఎం ఎల్ ఎ తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామంలో ఏరువాక పున్నామి సందర్భంగా జాతర జరుగుతున్న ఉత్సవాలు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల మరియు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లల చదువుల కోసం ప్రభుత్వం ఎన్నో చక్కని సౌకర్యాలు ఉచిత పుస్తకాలు దుస్తులు భోజనం అందిస్తోందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే అన్ని విధాల ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. యాపర్లలో దాతల సహకారంతో పాఠశాల వసతులు సమకూర్చుకోవడం అభినందనీయం అని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో జడ్పీ హై స్కూల్ హెచ్ ఎం పలుస శంకర్ గౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరసింహ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషేన్ భాగ్యలక్ష్మి గ్రామ నాయకులు రాంరెడ్డి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు స్వరజ్జం బాబు రెడ్డి, భీముడు, శ్యాం, దామోదర్, ఉపాధ్యాయులు మొహినొద్దిన్ వెంకటేశ్వర్లు బాలమ్మ ఈశ్వర్ రెడ్డి శ్రీధర్ మురళీ కృష్ణ, ఇందిరమ్మ రమేష్ ఆంజనేయులు శివాని అనుష విద్యార్థుల తల్లి దండ్రులు మున్నగువారు పాల్గొన్నారు.

## బోగస్ ఎస్టీ సర్టిఫికెట్లను నివారించాలి

**- గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ**



**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,13:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ చర్ల మండలంలో తాసిల్దార్ కార్యాలయం నుండి ప్రభుత్వ పథకాల పేరుతో కొన్ని ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు మంజూరు అయ్యాయని ఆరోపణలు వస్తున్నాయని గతంలో కొన్ని బోగస్ సర్టిఫికెట్లు మీద ఫిర్యాదులు చేసి ఉన్నామని వాటిపై కూడా పూర్తిస్థాయి విచారణ జరగలేదని అందులో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతూ లబ్ధి పొందుతున్నారని అలాంటి వారిపై కూడా త్వరలో పూర్తిస్థాయిలో విచారణ చేసి ఫిర్యాదులు చేస్తామని అన్నారు. రెవెన్యూ అధికారులు ఒక సర్టిఫికెట్ మీద గ్రామాలలో పెద్దల సమక్షంలో వారి యొక్క వంశవృక్షం పరిశీలన చేసి సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశంలో చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ దొర, తెల్లం జగపతి,మండి కోటేశ్వరరావు, శ్యామల,రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఎమ్మెల్యేకు సిపిఐ వినతి పత్రం...

**స్పందించిన ఎమ్మెల్యే... అధికారులకు ఆదేశాలు**

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,13:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్ము పేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వెనక గత ఎనిమిది సంవత్సరాలుగా ఆవాసాలు ఏర్పాటు చేసుకున్న బాధితుల సమస్యలపై సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు వినతి పత్రం అందజేశారు.సిపిఐ మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 2017 వ సంవత్సరంలో ఎంపీడీవో ఆఫీస్ వెనుక ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో ఎన్నో పోరాటాలు చేసి కేసులు పెట్టించుకుని గుడిసెలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తు న్నారని ఎండనక వాననక చంటి బిడ్డలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని బాధితులకు ఇంటి నెంబర్లు మరుగుదొడ్లు సిసి రోడ్డు ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని కోరామని తెలిపారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి వెంటనే వీళ్ళ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే అధికారులు మీ కాలనీకి వచ్చి మీ సమస్యలు పరిష్కరిస్తారని ఎమ్మెల్యే అభయమిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బత్తుల సాయి,దొంగ లక్ష్మీనారాయణ,తిరుపతమ్మ,శేష కుమారి, కోటి, అప్పమ్మ,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు

## రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**- మంత్రి తుమ్మల కామెంట్స్...**
**- దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి**
**- దేశమంతా పాదయాత్ర చేసి కులగణన కు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ**
**- ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శం**



**పొలిటికల్ పవర్ :** మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే తెలంగాణ లో 21 వేల కోట్లు రుణమాఫీ చేశాం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయం....రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయం .ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలి ఇతర జిల్లాల వారు ఖమ్మం లో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి అధికార పార్టీ వారు సర్పంచ్ లు.. ఎం పి టీ.సీ జడ్పీ.టీ.సీ లుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చు ....గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయడం నా రాజకీయ లక్ష్యం పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట .....స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి .....ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయి

## మూడు గుళ్ళు దేవాలయం లో అన్నప్రసాద అన్నదానము

**పొలిటికల్ పవర్ న్యూస్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ మహేందర్ యాదవ్.**



శుక్రవారం మల్కాజ్గిరి నేరేడు మెట్ మూడు గుళ్ళు దేవాలయం లో అన్నప్రసాద అన్నదానము మూడు గుళ్ళు దేవాలయం కమిటి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది ప్రతి శు క్రవారం నాడు క్రమం తప్పకుండా మూడు గుళ్ళు దేవాలయం కమిటి ఆద్వర్యంలో అన్నదానం నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో మూడు గుళ్ళు దేవాలయం కమిటి అధ్యక్షుడు కావలి ఈశ్వర్ యాదవ్. జెనిగె అశోక యాదవ్. పూల పల్లి సుందర్ యాదవ్. MR% శ్రీను . బుయ్యా ఈశ్వర్ గౌడ్. నేతి బాల కృష్ణా గుప్త. మధునాల శేఖర్ గౌడ్. సిక శ్రీధర్ గౌడ్ బింగి శ్రీనివాస్ యాదవ్. దినేష్ రత్. పెంబర్తి స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ గారు... అక్రమ కట్టడాల కూల్చివేతల ప్రక్రియలో

# ముందున్న చిత్త శుద్ధి ఎక్కడ..?

**- అక్రమ కట్టడాలు కూల్చివేత మినహాయింపులు విషయం లో ఏ అధికారికి ఎంత వాటా అందిందో!**
**- చింతూరు డివిజన్లో ఎందుకు అక్రమ కట్టడాలు కూల్చివేత జరగటం లేదు. చింతూరు ఐటిడిఎ పిఓ తెలపాలి.**
**- ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్...**



**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,13:**
సుప్రీంకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి స్థలాల ఆక్రమణలు మరియు ఇతర ప్రభుత్వ భూములు, కాలువలు చెరువులు బరియల్ గ్రౌండ్లో లోని అక్రమ కట్టడాలను నాలుగు వారాల్లో తొలగింపు ప్రక్రియను పూర్తి చేస్తామని మొదట్లో ఎంతో చిత్తశుద్ధితో మాట్లాడిన జిల్లా కలెక్టర్ మరి కొన్ని రోజులకి కొంతమంది ఆదివాసి ద్రోహులైన ఆదివాసి ప్రజాప్రతినిధులు మరియు ఆక్రమదారులైనటువంటి గిరిజనేతరులు యొక్క అభ్యర్థులను పరిగణంలోకి తీసుకొనిచాలా వరకి కూల్చివేత నిలిపివేసి గిరిజన యేతర అక్రమ కట్టడాలకు మినహాయింపు ఇవ్వటం వెనుక కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారుల ఉద్దేశం ఏమిటో బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రకటన ద్వారా కోరారు. చట్టం ఉల్లంఘనలో వున్న నాన్ ట్రైబల్ పై అధికారులకి, ప్రజాప్రతినిధులకి అంత ప్రేమ ఎందుకో ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన పత్రిక ముఖ్యంగా కోరారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం పకడ్బందీగా అమలు చేయాల్సినటువంటి అధికారులు, అమలకు చర్యలు తీసుకోవలసినటువంటి ప్రజాప్రతినిధులు నాన్ ట్రైబల్ కి కొమ్ముకాస్తూ, ఏజెన్సీ చట్టాలను నాన్ ట్రైబల్ కీ తాకట్టు పెట్టి ,అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు కాసులుకు కక్కుర్తి పడుతున్నారని ఆరోపణ చేశారు. ఒక జిల్లా కలెక్టర్ స్వయంగా మొత్తం కూలిస్తే నాన్ ట్రైబల్ వ్యాపారాలకు వాళ్ల నివాసాలకు ఇబ్బంది కలుగుతుందని చెప్పటం ఎంతవరకు సబబు?, చట్టం ఉల్లంగించిన వాళ్ళు ఇక్కడ ఉన్నప్పటికీ వాళ్లని తొలగించకుండా కాపాడుకోవడం వాళ్లకి వత్తాసుగా కలెక్టర్ గారే స్టేట్మెంట్ ఇవ్వటం ఆదివాసుల దురదృష్టకరమని, ఇటువంటి అధికారుల నిర్లక్ష్యం వలనే, మరియు స్థానిక అధికారుల చేతివాటంతోనే 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో చట్టానికి విరుద్ధంగా వలసలు పెరిగి నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలు వ్యాపార సముదాయాలు వెలిశాయని ఇది ఆదివాసుల ఉనికికి ప్రమాదము అని ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసి ప్రజాప్రతినిధులు ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన చట్టాల వైప లేక ఓట్ల కోసం గిరిజయేతురులు ఇచ్చే కాసులు కోసం కక్కుర్తి పడి ఆదివాసులకు మోసం చేస్తారో తెలపాలని డిమాండ్ చేశారు.ఒకపక్క అధికారులు వాళ్ల పని వాళ్లు చక్కగా చేసుకుంటూ పోతున్న సమయం లో ఆదివాసి ప్రజాప్రతినిధులు గిరిజనయేతరుల దగ్గర కొమ్ముకాస్తూ అధికారుల పనికి అడ్డుపడటం సిగ్గుమాలిన చర్యగా ఆయన విమర్శించారు.అలాగే చింతూరు డివిజన్లోని చింతూరు,ఎర్రంపేట ఐటీడీఏ పరిధిలో నోటీసులు ఇచ్చి హడావుడి చేసిన ఐటీడీఏ,రెవిన్యూ, పంచాయతీ అధికారులు. కొంతమంది నాన్ ట్రైబల్స్ స్వతగా ఒకటి రెండు రేకులు తీసేయగానే పూర్తిగా అక్రమ కట్టడాలను కూల్చకుండా ఆపివేయడం వెనక అంతర్యం ఏమిటో తెలియజేయాలని, ఎంత ముడుపులు ముట్టాయో తెలపాలని ప్రశ్నించారు. కోదాడ రాజమండ్రి వంటి ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చినటువంటి కొంతమంది గిరిజన యేతరులు ఐటీడీయే లోనీ పలు కాంట్రాక్టు పనులు చేస్తూ. చింతూరు ఐటిడి అధికారులను గుప్పెట్లో పెట్టుకొని తమకు నచ్చినట్టు పని చేయించుకుంటూ చివరికి ఆదివాసి చట్టాలు కూడా తూట్లు పొడుస్తూ గౌరవ సుప్రీంకోర్టు, హైకోర్టు వారి ఆదేశాలు కూడా అమలు కాకుండా చేయగలిగారంటే చింతూరులో ఉన్న బడా గిరిజనయేత్రుల యొక్క రాజకీయ బలం ,డబ్బు బలం ఎంతుందో అర్థమవుతుందని, వారి ముందు అధికారులు కూడా దిగదుడిపే అని అర్థమైందని అన్నారు. పంచాయతీ అధికారుల నుండి ఐటీడీలో ఉన్న ఐఎయస్ అధికారులను సైతం తమ గుప్పెట్లో పెట్టుకుని గిరిజయేత్రులు చింతూరులో తమ ఉనికిని చాటుతున్నారని దీని మూలాన ఆదివాసీలకు, ఆదివాసి చట్టాలకు ఉనికి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తపరిచారు. చింతూరు ఎర్రంపేట కేంద్రాల తో పాటు చింతూరు డివిజన్లోని వర రామచంద్రపురం, కూనవరం, ఎటపాక మండలాల్లో వున్న అన్ని అక్రమ కట్టడాలు తక్షణమే కూల్చివేత మొదలు పెట్టాలని లేకపోతే అధికారులకి చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి గ్రామం నుండి ఆదివాసీలు రెవెన్యూ ,పంచాయతీ, ఐటీడీఏ, జిల్లా అధికారుల కు మరియు ఆదివాసి ప్రజాప్రతినిధులకు అలాగే అక్రమ కట్టడం దారులైన గిరిజయేతరులకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు.ప్రధాన న్యాయస్థానం ఆదేశాలను పక్కనపెట్టి అక్రమ దారులకు కొమ్ముకాస్తున్న అధికారులపై, అధికారులను తమ పని చేయకుండా అడ్డుకుంటున్నటువంటి ప్రజాప్రతినిధులపై కోర్టు ధిక్కరణ కేసులు నమోదు చేయాలని ఆయన ఈ సందర్భంగా పత్రికా ముఖంగా న్యాయస్థానాన్ని కోరారు.

## అట్ట హాసంగా గ్లోబల్ హై స్కూల్ ప్రారంభోత్సవం

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**
కోరుట్ల పట్టణంలోని అటుకుల గిర్ని రహీమత్ పుర లో నూతనంగా నెలకొల్పబడిన గ్లోబల్ హై స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మజీద్ ఏ అయేషా మౌలానా ముస్తాక్ హాజరయ్యా రు.గ్లోబల్ హై స్కూల్ వాతావరణం పిల్లల మానసిక, శారీరక ఎదుగుద లకు అనుగుణంగా ఆహ్లాదకరంగా ఉందని తెలిపారు. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే కోరుట్ల పట్టణ పరిసర గ్రామలలోని తల్లిదండ్రుల అత్యధిక ఆధారణాభిమానాలు పొంది అధిక అడ్మిషన్లు సాదించినందుకు స్కూల్ ప్రిన్సిపాల్ మిర్జా మునవర్ ఆలీ బైగ్ వ్యక్తం చేస్తూ స్కూల్ తేదీ జూన్ 16 సోమవారం నుండి తరగతులు నిర్వహించడం జరుగుతుంది అని స్కూల్ ప్రిన్సిపాల్ మిర్జా మునవర్ ఆలీ బైగ్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో గ్లోబల్ హై స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ మిన్హాజ్,స్కూల్ ప్రిన్సిపాల్ మిర్జా మునవర్ ఆలీ బైగ్, మాజీ కౌన్సిలర్లు, ఆడెపు మధు, బాబా భాయ్, కోరుట్ల,ఎంఐ ఎం పట్టణ అధ్యక్షుడు ఎండి రఫీ, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ



మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి వసీం, కోరుట్ల వ్యాపారవేత్త అజరుద్దీన్,సమాజ్వాది పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముజాహిద్, మహమ్మద్ అలీ మెమోరియల్ ట్రస్ట్ అధినేత మసూద్ అలీ, అడ్వకేట్ అమీర్, పాత్రికేయులు మిర్జా ముక్రం బైగ్, ఎండి సుజాత అలీ,ఎండి జమీల్, తదితరులు పాల్గొన్నారు

## రాబోయే కాలంలో ప్రపంచంలో అగ్రగామి దేశంగా భారత్

**- భారతీయ జనతా పార్టీ నాయకులు**

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,13:**
అల్లూరి సీతారామరాజు జిల్లా
కూనవరం మండలం పెదార్కూర్ గ్రామంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమం జరిగింది. 60 ఏళ్లు పైగా భారత్ ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అవినీతిలో భారతదేశాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నెట్టగా 11 ఏళ్ల నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ప్రపంచంలో నాలుగవ స్థానానికి అభివృద్ధి చేసిందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు పేర్కొన్నారు. శుక్రవారం పెదార్కుర్ గ్రామంలో బిజెపి పార్టీ 11 సంవత్సరాలు పూర్తి అయిన నరేంద్ర మోడీ ప్రభుత్వం విజయ సంకల్ప యాత్రలో గాను ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు బిజెపి కూటమి ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో విప్లవాత్మక అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మధ్యతరగతి ప్రజల ఆర్థిక శక్తిని బిజెపి పెంచిందన్నారు.పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం బిజెపి పార్టీ చేసింది అన్నారు.గిరిజన నాయకులు పూనెం సురేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో స్థానిక మాజీ సర్పంచ్ చిచ్చడి నారాయణ,మండల కన్వీనర్ కరక పవన్ కుమార్,జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి నోముల సత్యనారాయణ,అంగర రామకృష్ణ, పార్టీ సీనియర్



నాయకులు అంగర నటరాజ్,హిమాం సాహెబ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామసమస్యలు తీర్చడంలో సెక్రటరీ సక్సెస్

**- అడుగడుగున పారిశుధ్యం,నీటి వసతి**
**- రామన్నగూడెంగ్రామం లో ఈ రోజు సమస్యలను పరిష్కరించిన సెక్రటరీ శ్రీకాంత్**





**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్ 13**
అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామంలో పారిశుధ్య పనుల్లో సెక్రటరీ శ్రీకాంత్ పాల్గొన్నారు.ఆయన స్వయంగా తాగునీరు,వీధి దీపాలు పరిశీలించి,నూతన వీధి దీపాలను నెలకొల్పారు.గ్రామవీధుల్లో పరిసరాలు శుబ్రపరచేల ప్రణాళికా సిద్ధం చేసుకొని మంచినీటి సదుపాయాన్ని పరిశీలించారు.

## అశ్వారావుపేటలో విద్యుత్ అంతరాయం

**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్ 13**
విద్యుత్ వినియోగదారులకు రేపు అనగా 14.06.2025 శనివారం నాడు ఉదయం 09:00 గంటల నుండి 12గంటల వరకు అశ్వారావుపేట 33/11కేవీ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కరణంగా అశ్వారావుపేట సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వినియోగదారులు కి విద్యుత్ అంతరాయం కలుగును కావున సహకరించగలరని విద్యుత్ శాఖ ఒక ప్రకటన విడుదల చేశారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- రైతులకు పలు సూచనలిచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్తలు**

**- ఘనంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం చివరి రోజు**



**అశ్వారావుపేట, పొలిటికల్ పవర్ న్యూస్ (ఆర్సీ కారం వెంకటేష్) జూన్ 14:** అశ్వారావుపేట శాస్త్రవేత్తల బృందం డా. పి.నీలిమ, కే.కోటేశ్వర్ ములకలపల్లి మండలంలోని జగన్నాధపురం గ్రామం లోని రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం ముగింపు రోజును ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు మాట్లాడుతూ, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు గత 45 రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట క్లస్టర్లో దాదాపు 66 గ్రామాల్లో 66 కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న, ఆయిల్ పాము గురించి సాంకేతిక విజ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను తెలియజేసినందుకు శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ రైతు సోదరులు నీటి కుంటలు, ఫారం పాండ్స్ ఉపాధి పథకంలోని కూలీలను ఉపయోగించుకొని ప్రభుత్వం వారు అందిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతులు మునగ సాగు వైపు కూడా మక్కువ చూపితే వారికి అదనపు ఆదాయంతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి కళాశాల అసోసియేట్ డీన్ డా. జె.హేమంత కుమార్ మాట్లాడుతూ రైతులు వివిధ పంటలు సాగు చేసేటప్పుడు అధిక మోతాదులో యూరియాను వాడరాదని, అవసరానికి మించి యూరియా వాడటం వలన నేల మరియు నీరు కాలుష్యమే కాకుండా రైతులకు సాగు ఖర్చు ఎక్కువ అవుతుందని, వరిలో అగ్గి తెగులు మరియు దోమపోట ఉద్రిక్తత ఎక్కువ ఉంటాయని తెలిపారు. సరైన సమయంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగును చేసి గులాబీ రంగు పురుగు నివారించుకోవచ్చని, సాధారణ పద్ధతి కంటే అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. ఆ తర్వాత వ్యవసాయంలో సాగునీటి



ఆదా గురించి పంట మార్పిడి ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం ఏడిఏ రవికుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అందించే రాయితీల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో చెప్పిన అంశాలను రైతులందరూ పాటించాలని కోరారు. రైతులు ముఖ్యంగా విత్తనాలు కొన్నప్పుడు రసీదులను భద్రపరచుకొని కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఆ తర్వాత జిల్లా ఉద్యాన అధికారి కిషోర్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ అందించే రాయితీల గురించి వివరించారు. ఆయిల్ పామ్, మునగ సాగు మరియు టిష్యూ కల్చర్, అరటి సాగు సంబంధించిన రాయితీల గురించి చెప్పారు. ఆ తర్వాత వ్యవసాయ కళాశాల మృత్తిక శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ భూసార పరీక్ష కోసం మట్టి నమూనా సేకరణ గురించి మరియు భూసార పరీక్ష యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. భూసార పరీక్షన అనుసరించి ఎరువుల యాజమాన్యం చేపట్టడం వల్ల సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని చెప్పారు. అనంతరం డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న లో విత్తనోత్పత్తి గురించి వివరించారు. ఆ తర్వాత డా.శీరీష విస్తరణ విభాగం నుండి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రస్తావించిన అంశాల గురించి నేర్చుకొని తోటి రైతులతో పంచుకొని రానున్న పంటకాలలో పాటించడం వల్ల రైతులందరూ సుస్థిర వ్యవసాయం చేపట్ట వచ్చని తెలిపారు. డాక్టర్ పి.నీలిమ, ఉద్యాన విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఆయిల్ పామ్ లో అంతర పంటల సాగు గురించి వివరించారు. ములకలపల్లి మండల వ్యవసాయ అధికారి అరుణ్ మాట్లాడుతూ రైతు మిత్రులకు వ్యవసాయ శాఖ అందించేటువంటి రాయితీల గురించి తెలిపారు. మండలంలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ విజయవంతం కావడానికి కృషి చేసిన స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ ను ఉన్నతాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 360 మంది రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వ్యవసాయ కళాశాల బోధన సిబ్బంది, జగన్నాధపురం గ్రామంలోని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చదువుకొని భవిష్యత్ లో ఉన్నత స్థానంలో ఉండాలి..

**నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుంది**

**- అక్షరాభ్యాసం,నోటు బుక్స్, పాఠ్య పుస్తకాల పంపిణీలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు**



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయిన సందర్భంగా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలోని ప్రాథమిక కోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల గుమ్మానికి మామిడి ఆకులతో తోరణాలు కట్టి చిన్నారులకు స్వాగతం పలికారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేపట్టేందుకు విద్యార్థులకు కొత్తగా అడ్మిషన్లు కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా అడ్మిషన్లు కల్పిస్తామని, ఏడాదికి ఉచితంగా రెండు జతల దుస్తులు, సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందన్నారు. సరస్వతీదేవికి ప్రత్యేక పూజలను చేసి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు గ్రామ పెద్దలు పాల్గొని చిన్నారుల చేత అక్షరాలను దిద్దించి సామూహిక అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... విద్యార్థులకు విద్య బంగారు భవిష్యత్తు అని, ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ,నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తున్నదని తెలిపారు. అనంతరంపిల్లలకు ఉచిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, శ్రీనివాసులు, దర్గయ్య, రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అంగన్వాడీ టీచర్ రమాదేవి, వెంకట్ రాములు, నాగరాజు, ఓంకార్ రెడ్డి, అజ్గర్, లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మన్యం యువకుడు పల్లె నుంచి పంజాబ్ వరకు

**- తెలంగాణలో మొదటి ర్యాంక్ సాధించిన ఆదివాసి ముద్దుబిడ్డ**

**- ఆల్ ఇండియాలో ఎనిమీదవ ర్యాంక్,**

**- తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి తెగ లో మొట్టమొదటి ఎం ఎస్ సి స్పోర్ట్స్ కోచింగ్ సీటు సాధించిన కాకా జోగారావు**





**పొలిటికల్ పవర్ న్యూస్ (ఆర్సి కారం వెంకటేష్) జూన్ 14 :**
కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు ఈ యువకుడు. మన్యంలో నిరుపేద కుటుంబంలో జన్మించి ఇతను జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచాడు. దుమ్ముగూడెం మండలం, గౌరవరం పంచాయతీ ,లింగాపురం గ్రామానికి చెందిన కాక వెంకటేష్ ,మంగమ్మ దంపతులు నిరక్షరాస్యులు వీరి కుమారుడు జోగరావు .చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి. గురువు లేకపోయినా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పలు క్రీడల్లో నైపుణ్యం సాధించాడు. 6వ తరగతి చదివే సమయంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు ఎంపిక కావడంతో పదో తరగతి వరకు ఖమ్మం లో సెంచరీ ఐ ప్రొఫైల్ పాఠశాలలో చదువుకున్నాడు. వరంగల్ అశోక్ నగర్ సైనిక్ పాఠశాలకు ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. మణుగూరు గురుకుల డిగ్రీ ప్రథమ సంవత్సరం చదివే సమయంలో నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ పరీక్షలు రాసి ఇండియా స్థాయిలో 9వ ర్యాంకు, తెలంగాణ స్థాయిలో 2వ ర్యాంకు సాధించాడు. మణిపూర్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ లో కోర్స్: బీఎస్సీ( బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ఇన్ స్పోర్ట్స్ కోచింగ్) నాలుగేళ్ల డిగ్రీ కోర్సు చదవడానికి అర్హత సాధించాడు.జోగారావు పై చదువులకు నాలుగేళ్ల డిగ్రీ కోర్సు కు ఐ టి డి ఏ భద్రాచలం పిఓ సహాయం అందించారు పోలీస్ శాఖ చేయూత: నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో సీటు వచ్చిన ఫీజు కట్టలేని పరిస్థితి తెలుసుకున్న దుమ్ముగూడెం సిఐ నల్లగట్ల వెంకటేశ్వర్లు సమస్యను ఎస్పీ సునీల్ దత్, భద్రాచలం ఏఎస్పీ వినీత్ కు విన్నవించారు.
అట్టి విషయాన్ని స్పందించి పోలీసు శాఖ తరపున రూ.20,000 నగదు అందించారు. ఆదర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు గొంది వెంకటరమణ మరియు ఆదివాసి మహిళా చైతన్య శక్తి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ పద్మజ ఆధ్వర్యంలో రూ. 1,00000 రూపాయలు విరళంగా అందించారు.ప్రముఖ సినీ హీరో ఆదిత్య ఓం రూ.10 నగదు ఇచ్చారు. జై హిందు జై భారత్ సంస్థలో 5000 రూపాయలు సహాయం అందించారు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 1500 సహాయం అందించారు సాధించిన విజయాలు: 2017లో ఖమ్మంలో జిల్లా స్థాయిలో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ



బహుమతి.2018లో విశాఖపట్నంలో జాతీయస్థాయి క్రీడల్లో 100 మీటర్ల పరుగులో నాలుగో స్థానం.
2019లో గచ్చిబౌలిలో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ బహుమతి. 2019లో గుజరాత్ రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి 100 మీటర్ల పరుగులో తృతీయ బహుమతి దక్కించుకున్నాడు. 2020 లో గచ్చిబౌలిలో జాతీయస్థాయిలో 100 మీటర్ల పరుగులు ప్రథమ అదే ఏడాది ఏకలవ్య మోడల్ రిజిస్ట్రేషన్ విద్యార్థులకు జరిగిన జాతీయస్థాయిలో 100 మీటర్ పరుగులు ద్వితీయ బహుమతి సాధించాడు. 2024-2025 ఒడిస్సా రాష్ట్రంలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ( మెన్ అండ్ ఉమెన్ )ఛాంపియన్షిప్ లో అథ్లెటిక్స్ విభాగంలో డెకథ్లిన్ క్రీడను పాల్గొని 16వ ర్యాంకు సాధించాడు. ఆ తర్వాత 2025 మే 27 నుంచి 29 వరకు ఆన్లైన్ ఎక్సమ్ పాల్గొని ఎన్ ఎస్ ఎన్ ఐ ఎస్( నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్) పరీక్షలో ఆల్ ఇండియా ఎనిమిదవ ర్యాంక్ , తెలంగాణ రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించాడు. కోర్స్ :ఎం ఎస్ సి( మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ స్పోర్ట్స్ కోచింగ్) పంజాబ్ రాష్ట్రంలో పటియాల డిస్ట్రిక్ట్ లో ఈ స్పోర్ట్స్ ఇనిస్ట్యూట్ని నియమించారు.

# పెబ్బేరు మండలంలో ఒకేరోజు 13 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన ఎమ్మెల్యే

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :**
వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో దాదాపు 13కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. శ్రీరంగాపురం మండలంలోని శేరుపల్లి గ్రామంలో రూ. 21.75 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనంను ప్రారంభించారు. పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో బండలాగుడు పోటీలను ప్రారంభించి, రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు అనంతరం గ్రామంలోని ప్రాథమికోన్న పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని సరస్వతి మాతకు పూజలు నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అయ్యవారిపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించారు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలను అందజేశారు. అనంతరం 21.75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈర్లదిన్నె గ్రామంలో 21.75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కొత్త సూగూరు గ్రామంలో 21.75 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి 12 లక్షల రూపాయలతో అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం గ్రామంలోని తాగు నీటి ఎద్దడిని తీర్చేందుకు తవ్వించిన బోరుబావిని ప్రారంభించారు. బునాది పురం గ్రామంలో పాఠశాల ల్యాబ్ ను ప్రారంభించారు. రంగాపురం గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన హమాలీ సంఘ భవనాన్ని ప్రారంభించి, 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. తోమాల పల్లి గ్రామంలో రూ 21.75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శాఖాపూర్ గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించి, 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న, అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. పెబ్బేరు మున్సిపాలిటీలో నీ చలిమిల్లలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎస్సి కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. 10 కోట్ల 76 లక్షల రూపాయలతో పెబ్బేరు మున్సిపాలిటీలో అమృత్ స్కీం ద్వారా చేపట్టే పను లకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెబ్బేరు పట్టణానికి రాబోయే 30 సంవత్సరాల వరకు తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు అమృత్ స్కీం ద్వారా 10 కోట్ల డెబ్బై ఆరు లక్షల రూపాయల వ్యయంతో ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ల నిర్మాణం చేపట్టి నీటి సరఫరా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం 2 లక్షల రూపాయల వ్యయంతో కంచిరావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో నేడు పండగ వాతావరణం నెలకొందన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం



పంపిణీ కార్యక్రమం, లాంటి అనేక పథకాల ద్వారా గ్రామాలలో నిరుపేదలు నేడు ఎంతో ఆనందదాయకంగా ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, శ్రీరంగాపురం మండల నాయకులు శ్రీహరి రాజ, బీరం రాజశేఖర్ రెడ్డి, పెబ్బేరు మండల నాయకులు, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, రంగాపురం రామచంద్రారెడ్డి, గంధం రాజశేఖర్, వెంకటేష్ సాగర్, దయాకర్ రెడ్డి, వెంకట్ రాములు, రామన్ గౌడు, భాను ప్రకాష్ రెడ్డి, వనపర్తి పెబ్బేరు మాజీ కౌన్సిలర్లు, అధికారులు మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారూ.

## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో రాయితీ ఉత్తర్వుల జారీ



**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,14:**
ఆసిఫాబాద్ జిల్లా 2025- 26 విద్యా సంవత్సరానికి జర్నలిస్టు పిల్లలకు (ఉచిత విద్య) రాయితీ కి సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియుడబ్ల్యూజే - ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ తెలిపారు.శుక్రవారం డీఈఓ కార్యాలయంలో సూపరింటెంట్ వి రమణ చారి ఉత్తర్వులు టీయూడబ్ల్యూజే నాయకులకు అందజేశారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో (ఉచిత విద్య) రాయితీ కల్పించాలని ఈనెల 11వ తేదీన జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే కు విన్నవించామని.ఈ నేపథ్యంలో విద్యా శాఖ జిల్లా అధికారి యాదయ్య ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఈ సందర్భంగా వీరికి జిల్లా జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కొందరు ప్రైవేటు విద్యా సంస్థలవారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారి ఆ విధంగా కాకుండా కచ్చితంగా ప్రతి విద్యా సంస్థ వారు అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు జర్నలిస్టులకు సహకరించాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ సంఘం పాటు పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టియుడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అడప సతీష్ తదితరులు పాల్గొన్నారు.